ప్రజాశక్తి

సోమవారం 10 నవంబర్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

భళా చిత్రకళ

బాలల దినోత్సవం, ప్రజాసైన్స్ ఉద్యమ నాయకుడు అనుమకొండ సురేష్ జయంతిని పురస్కరించుకుని ఫోరం ఫర్ ఆర్టిస్టు సంస్థ ఎంబివికెలో ఆదివారం చిత్రకళా పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో 450 మంది చిన్నారులు పాల్గొన్నారు. వార్త 8లో

వాస్క్యూలర్ వాక్‌థాన్

వాస్క్యూలర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వాస్క్యూలర్ వాక్‌థాన్‌ను విజయవాడలో ఆదివారం నిర్వహించారు. గవర్నర్‌పేట ఐఎంఎ హాల్ వద్ద వాక్‌థాన్‌ను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. వార్త 8లో

ఇళయరాజాకు సత్కారం

వార్త 2లో

సినీ సంగీత సామ్రాజ్యానికి రారాజు ఇళయరాజా విజయవాడలో కాన్సర్ట్ నిర్వహించినందుకు నగర ప్రజల తరుపున విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఆయన్ను ఆదివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు తిష్ట

- కృష్ణలంకలో ఏరులై పారుతున్న మద్యం
- పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు
- విచ్చలవిడిగా గంజాయి
- హైవేపై నిత్యం ప్రమాదాలు
- అధికారుల మొక్కుబడి చర్యలు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ కృష్ణలంక ప్రాంత ప్రజలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. దాదాపుగా ఎక్కువ మంది ఈ ప్రాంత ప్రజలు కాయకష్టంపై ఆధారపడి జీవించేవారు. ఆటో వాలా దగ్గర నుంచి తోపుడుబండ్లపై చిరు వ్యాపారం, ముఠా పని, బిల్డింగ్ నిర్మాణాలు, సీలింగ్ వర్క్, హోటల్ కార్మికులుగా తదితర రంగాల్లో రోజువారీ కూలీ పని చేస్తుంటారు. నెలవారీగా సరైన పని లేక, ఉన్నా కానీ గిట్టుబాటు (వేతనం) కూలి లేక, ఆకాశాన్నంటుతున్న ధరలతో కుటుంబాలు గడవటం బహుకష్టంగా తయారైంది. మరొక వైపున విద్యా, వైద్యం అందని ద్రాక్షాలా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో జీవనోపాధి కోసం, కుటుంబ అవసరాలకు బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీలకు రుణాలు మంజూరు కాక అధిక వడ్డీలకు ప్రయివేటు ఫైనాన్సర్లను ఆశ్రయించి పీకల్లోతు అప్పుల్లో సగటు కష్టజీవి కూరుకుపోతున్నాడు.

కృష్ణలంక 22 డివిజన్ నుంచి 21, 20, 18, 17, 16 తదితర డివిజన్ల పరిధిలో మద్యం ఏరులై పారుతుంది. రాత్రి, పగలు అనే తేడా లేకుండా 24 గంటలూ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ఆయా డివిజన్ల ప్రజలకు కృష్ణానది నుంచి రక్షిత మంచినీటిని సరఫరా చేయలేకపోయినా మద్యాన్ని మాత్రం ప్రభుత్వం ఏరులై పారిస్తుంది. ఆయా డివిజన్లలో నివాసాల మధ్యలోనే ప్రభుత్వం మద్యం షాపులకు లైసెన్స్ మంజూరు చేసింది.

సంబంధిత ఎక్సైజ్ అధికారులు సైతం ప్రజలకు ఇబ్బందిగా ఉందని తెలిసినా రాబడే ముఖ్యం అన్నట్లు మద్యం షాపులకు యధేచ్ఛగా లైసెన్స్‌లిచ్చేశారు. 22వ డివిజన్ నుంచి 20వ డివిజన్ పరిధిలోనే అరడజను మద్యం షాపులు, మూడు బార్ అండ్ రెస్టారెంట్లు యధేచ్ఛగా నడుస్తున్నాయి. 24 గంటల పాటు విచ్చలవిడిగా అడ్డూ అదుపు లేకుండా మద్యం షాపులను నడపుతూ మద్యం (మిగతా 2లో)

రహదారుల అభివృద్ధి చర్యలు

మంత్రి జనార్ధన్‌రెడ్డి 2లో

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి : యుటిఎఫ్

2లో

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర

ప్రతి రైతునూ ఆదుకుంటాం

మంత్రులు కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతునూ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రులు కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం మచిలీపట్నంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొండి కృష్ణయాదవ్ గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రులు మాట్లాడారు. మొంథా తుపాను సమయంలో ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో అధికారులందరినీ అప్రమత్తం చేసి తుపాను ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొన్నారన్నారు. అవసరమైన చోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి తగిన చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రతి ఒక్కరికి నిత్యావసర సరుకులు అందించిందన్నారు. తుపాను సమయంలో ఉపాధి కోల్పోయిన తీర ప్రాంతంలోని మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం, పంచదార, కందిపప్పు, నూనె, బంగాళదుంపలు కిలో చొప్పున నిత్యావసర సరుకులు అందించిందని తెలిపారు. కృష్ణాజిల్లాలో ప్రాథమిక అంచనా ప్రకారం దాదాపు 46 వేల హెక్టార్లలో వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లిందని, మొక్కజొన్న, అపరాలు, మామిడి ఇతర పంటలు దెబ్బతిన్నాయని వివరిస్తూ జరిగిన పంట నష్టానికి క్షేత్రస్థాయిలో ఎన్యూమరేషన్ జరుగుతోందన్నారు. పంట నష్టం అంచన ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి నష్టపోయిన ప్రతి రైతును అన్ని విధాలా ఆదుకుంటామని హామీనిచ్చారు. తుపానుకు నష్టపోయిన ప్రతి రైతుకు గతంలో ఎన్నడూ లేనివిధంగా హెక్టారుకు రూ.25 వేలు నష్ట పరిహారం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధికి నియోజకవర్గాల వారీగా ఉన్న సమస్యలను గుర్తించి చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ జెడ్పిటిసి లంకే నారాయణ ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పశు సంరక్షణకు చర్యలు

- వీధికుక్కలపై ప్రత్యేక దృష్టి
- లక్ష్యానికి అనుగుణంగా మినీ గోకులాల నిర్మాణం
- పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు

ప్రజాశక్తి-విజయవాడ: పశువుల సంరక్షణకు పలు రకాల చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ (జెడి) డాక్టర్ ఎం. హనుమంతరావు పేర్కొన్నారు. పశువుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని ఆయా గ్రామాల పరిధిలో వీధి కుక్కలకు యాంటి బర్త్ కంట్రోల్ నిర్వహిస్తూ ప్రత్యేక వ్యాక్సినేషన్ డ్రైవ్ చేస్తూ వీధి కుక్కల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల్లో వీధి కుక్కల కోసం ఆహారం పెట్టు ప్రదేశాలను గుర్తించి, ఫీడింగ్ జోన్లు ఏర్పాటు చేశామన్నారు. ఎన్‌ఆర్ఇజిఎస్ కింద చేపడుతున్న మినీగోకులాల షెడ్ల నిర్మాణాలు, వాటి పరిస్థితి, మేకలు, గొర్రెలు, గేదెల సంతానోత్పత్తికి తీసుకుంటున్న చర్యలపై జెడి 'ప్రజాశక్తి'కి ప్రత్యేక ఇంటర్వ్యూనిచ్చారు.

ప్రశ్న: వీధి కుక్కలు దాడి చేయకుండా తీసుకుంటున్న చర్యలేమిటి?

జవాబు: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రామాల్లో వీధి కుక్కల కోసం (మిగతా 2లో)

రహదారుల అభివృద్ధికి చర్యలు

- మంత్రి జనార్థన్ రెడ్డి
- రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-విజయవాడ: రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కార్పొరేషన్ సభ్యులు పూర్తి సహకారం అందించాలని రాష్ట్ర రోడ్లు అండ్ భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. నగరంలోని ఆర్అండ్‌బి (ఇఎన్‌సి) కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎపిఆర్‌డిసి) సభ్యుల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, గత ఐదేళ్లలో రోడ్లను కనీసం రెన్యువల్ కూడా చేయకపోవడంతో రాష్ట్రంలో వేల కిలోమీటర్ల రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు నెలల కాలంలోనే రూ.1,081 కోట్ల నిధులతో రాష్ట్రాన్ని గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దామన్నారు. దీనివల్ల కూటమి ప్రభుత్వం, ఆర్ అండ్ బి శాఖపై ప్రజల్లో సానుకూలత నెలకొందన్నారు. ఇటీవలి తుపాన్ ప్రభావంతో రాయలసీమ ప్రాంతంలో కొంత మేర రహదారులు బాగానే ఉన్నప్పటికీ, ఉత్తరాంధ్ర, కోస్తా, కష్ణ, గుంటూరు జిల్లాలలో పాడైన రహదారులపై దష్టి పెడుతున్నామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దాదాపు రూ.2,500 కోట్ల మేర రహదారుల అభివద్ధి పనులు చేపట్టామన్నారు.మరో రూ.1000 కోట్ల రూపాయల నిధులతో అభివద్ధి పనులకు టెండర్లు పిలిచి అతి త్వరలో పనులు చేపట్టనున్నామని మంత్రి వివరించారు.ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి)మోడల్ తో ప్రజలపై భారం పడకుండా రహదారులను అభివద్ధి చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఏపీ ఆర్డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ నూతన సభ్యులు వారి పరిధిలో రహదారులను పరిరక్షిస్తూ సమస్యలు ఎదురైతే మంత్రి దష్టికి తీసుకురావాలన్నారు.అనంతరం మంత్రి సమక్షంలో 16 మంది రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఆర్డీసీ) సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపి, శాలువాతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్డీసీ ఎండి ఎల్.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

పశు సంరక్షణకు చర్యలు

ప్రత్యేకంగా ఆహారం పెట్టే ప్రదేశాలను ఏర్పాటు చేస్తున్నాం. ప్రజలు దీనిని గమనించి కేవలం కేటాయించిన ప్రదేశాల్లో మాత్రమే వీధి కుక్కలకు ఆహారం పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

ప్రశ్న: మినీగోకులాల నిర్మాణాల తీరు ఎలా నడుస్తున్నాయి?

జవాబు: ఎన్ఆర్ఇజిఎస్ కింద జిల్లాలో చేపట్టిన మినీ గోకులాల నిర్మాణాలు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో జిల్లాలో నిర్మేశించిన లక్ష్యం 1014 కాగా ఆయా గ్రామాల్లో పశువుల షెడ్లు ఇప్పటి వరకు 77 వరకు నిర్మాణాలు పూర్తయ్యాయి. 377 మినిగోకులాలు వివిధ దశల్లో ఉన్నాయి. 90 శాతం సబ్సిడీ, కేవలం 10 శాతం రైతు వాటా సొమ్ముతో షెడ్ల నిర్మాణం జరుగుతుంది. ఒక్కో షెడ్ నిర్మాణానికి మొత్తం రూ.2 లక్షల వ్యయం అవుతుంది.

ప్రశ్న: పెయి దూడల ఇంజక్షన్‌కు ఇస్తున్న సబ్సిడి ఎంత?

జవాబు: ఆవులు, గేదెల్లో ముఖ్యంగా పెయి దూడలు (ఫి మేల్) వృద్ధికి ప్రత్యేకంగా ఉపయోగించే ఇంజక్షన్‌కు అయ్యే ఖర్చులో ఎక్కువ శాతం ప్రభుత్వం భరిస్తుంది. ఆవులు, గేదెల్లో సూడికి ముందు ఇంజిక్షన్ ద్వారా వై క్రోమోజోమ్‌కు బదులు ఎక్స్...ఎక్స్ క్రోమోజోమ్ (సెమెన్) లను పంపించి, ఫలదీకరణం చెందే విధంగా తద్వారా పెయ్యిదూడలు పుట్టడానికి వీలుగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దీని కోసం వినియోగించే ఒక్కో ఇంజిక్షన్ ఖరీదు రూ.1350 కాగా, ప్రస్తుతం రూ. 300 వరకు తగ్గించి,దీనిలో కూడా రూ.150 సబ్సిడీ పోను రూ.150 రైతు భరించాల్సి ఉంటుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి4లో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లాలో కృష్ణామిల్క్ యూనియన్ యాజమాన్యం రైతులకు ఉపయోగపడాలనే లక్ష్యంతో లక్ష డోస్ (సెమెన్)లను రైతులకు సప్లై చేయాలని టార్గెట్‌గా తీసుకొని, ఒక్కో డోస్‌కు రూ.100 చొప్పున భరించాలని, తద్వారా రూ.కోటి కృష్ణామిల్క్ యాజమ్యాం చెల్లించే విధంగా, రైతు కేవలం ఒక డోస్‌కు రూ. 50 మాత్రమే చెల్లించాల్సి వస్తోంది. అయితే యుపిలో ఉన్న నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్‌డిడిబి) నుంచి డబల్ ఎక్స్ కల్గిన సెమెన్ (డోస్‌లు) సప్లై చాలా తక్కువగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు పది లక్షల వరకు డిమాండ్ ఉండగా, ఎన్‌టిఆర్ జిల్లాలో 30 వేల వరకు డిమాండ్ ఉంది. కానీ ఇప్పటి వరకు కేవలం 3,500 మాత్రమే డబల్ యక్స్ ఇంజిక్షన్ సూడి ఆవులకు చేయడం జరిగింది.

ప్రశ్న: ఆవులకు లంపిస్కిన్ నివారణకు తీసుకుంటున్న చర్యలేమిటి?

జవాబు: పట్టణాల్లో వీధుల్లో, రోడ్లపై సంచరించే ఆవుల్లో ఈ లంపిస్కిన్ వ్యాధి ఎక్కువగా కనపడుతుంది. దీని నివారణకు ప్రత్యేక టీకా మందు అందుబాటులో లేకపోయినా... మేకలకు వచ్చే మసూచిక నివారణకు వినియోగించే టీకానే ఈ లంపిస్కిన్ డిసీజ్‌కు వాడుతున్నాం.

ప్రశ్న: పశువుల దాణాకు ఇస్తున్న సబ్సిడీ ఎంత ?

జవాబు: 50 కిలోల దాణా రూ.1110 కాగా దానిలో రూ. 550 సబ్సిడీ పోను రూ.550 రైతు చెల్లించాలి. ఇప్పటి వరకు 867.35 మెట్రిక్ టన్నుల మేర దాణాను సబ్సిడీపై రైతులకు సరఫరా చేయగా, మరో 243 మెట్రిక్ టన్నుల కోసం ఇండెంట్ పెట్టడం జరిగింది.

సమస్యలు తిష్ట

ఏరులై పారిస్తున్నా సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారనే విమర్శ బాహాటంగానే వినిపిస్తుంది. రోజంతా కాయకష్టం చేసి, ఇంటికొచ్చే సమయంలో అందుబాటులో ఉన్న మద్యం షాపుల్లో పీకల్లోతు తాగిన మైకంలోనే ఇళ్లకు చేరుతూ కుటుంబాల్లో ఘర్షణలు చోటుచేసుకున్న సందర్భాలు నిత్యకృత్యమయ్యాయి. మరొక వైపున చీకటి పడిన తరువాత కృష్ణలంక పరిధిలోని నదీ పరివాహక ప్రాంతంలో గంజాయి మత్తులో యువత జోగుతున్నారనే చర్చ బాహాటంగానే వినిపిస్తుంది. ఈ వ్యవహారం పోలీసు అధికారులకు తెలుస్తున్నా మొక్కుబడిగా ఆయా డివిజన్ల పరిధిలో రౌండ్స్ వేస్తున్నారనే విమర్శ ఉంది. దీంతో స్వర్గపురి, పద్మావతి ఘాట్, కృష్ణవేణిఘాట్, రాణిగారితోట, 20, 21వ డివిజన్లలో గంజాయి బ్యాచ్ ఆగడాలతో ప్రజలు భీతిల్లిపోతున్నారు. వీటితో పాటు కృష్ణలంక హైవే ప్రమాదాలకు నిలయంగా మారింది. కనకదుర్గ వారధి దగ్గర నుంచి కృష్ణవేణి ఘాట్ (రాజీవ్‌గాంధీపార్కు) వరకు నిత్యం ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదం జరుగుతూనే ఉంది. దీంతో కృష్ణలంక ప్రాంత ప్రజలు రోడ్డు మీదకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కానీ, సిగ్నల్స్ ఏర్పాటు చేయడం, ప్రతి డేంజర్ పాయింట్ వద్ద ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయడం తదితర చర్యలు సంబంధిత పోలీసులు తీసుకోవడంలేదని ప్రజజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికయినా కృష్ణలంక ప్రాంతంలో తిష్టవేసిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వైసిపి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ రామలింగేశ్వర్‌నగర్ 15వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ నేతృత్వంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వైద్య విద్యను పేద, మధ్యతరగతి విద్యార్థులకు దూరం చేసేందుకు రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరణ చేస్తుందని అన్నారు. ఈచర్యను నిరశిస్తూ వైసిపి రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, దీనిలో భాగంగా 15వ డివిజన్‌లో కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి పెద్దఎత్తున స్పందన కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆళ్ల చెల్లారావు, సీతారామయ్య, చిన్న, భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళయరాజా దేశానికి సాంస్కృతిక ఆభరణం : ఎంపి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

మ్యూజిక్ మాస్ట్రో, రాజ్యసభ సభ్యుడు ఇళయరాజా విజయవాడలో కాన్సర్ట్ నిర్వహించినందుకు నగర ప్రజల తరుపున విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కృతజ్ఞతలు తెలిపారు. జీఆర్టీ గ్రాండ్ హోటల్‌లో ఆదివారం ఇళయరాజాను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇళయరాజాను సత్కరించి కొండపల్లి బొమ్మను బహుకరించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. "ఇళయరాజా దేశానికి సాంస్కృతిక ఆభరణం. ఆయన సంగీతం భావోద్వేగాల భాష. సంగీతం అంటే ఇళయరాజా... మెలోడీ అంటే రాజా గారు... భావం అంటే ఆయన సష్టి. 'ఇళయరాజా' అనే పేరు వినగానే మనసు మోగే స్వరాల ప్రేరణా గాథ మన ముందుకొస్తుంది' అని పేర్కొన్నారు. భారతీయ సంగీత చరిత్రలో అజరామరమైన స్వరకర్తగా ఇళయరాజా గుర్తింపు పొందారని ఎంపీ శివనాథ్ తెలిపారు. "ఇళయరాజా" గీతాలు తరతరాల మనసుల్లో మెలోడీ మంత్రాలుగా నిలిచిపోయాయి. ఆయన సష్టి విశ్వవ్యాప్తమైందని, భారతీయ సంగీతాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన లెజెండరీ కంపోజర్ ఇళయరాజాకి సంగీత ప్రపంచం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది," అని అన్నారు.వెయ్యికి పైగా సినిమాలకు సంగీతం సమకూర్చిన సంగీత మాంత్రికుడు ఇళయరాజా ప్రతిభకు ప్రపంచం సాక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశంసించారు. ఇళయరాజా గారి వ్యక్తిత్వం, ఆయన సంగీతం రెండూ భారతీయ సంస్కతికి సజీవ చిహ్నాలు, అని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేశినేని శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

క్యారమ్, చెస్ పోటీల్లో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ కోర్టు ప్రాంగణంలో ఏపీ స్టేట్ బార్ ఫెడరేషన్ తరపున నిర్వహించిన క్యారమ్, చెస్ పోటీలు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీలకు రాష్ట్రంలోని వివిధ బార్ అసోసియేషన్ల నుంచి సుమారు 400 మందికి పైగా పాల్గొన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య విజేతలకు అభినందనలు తెలిపి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జయసూర్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న న్యాయవాదులు అందరూ ఒక చోటకు చేరి రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించటం అనేది న్యాయవాదులలో ఐకమత్యాన్ని తెలుపుతుందని అన్నారు. ఇది చాలా మంచి కార్యక్రమం అని న్యాయవాదులను అభినందించారు. ఏపీ స్టేట్ బార్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎకె బాష మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ బార్ అసోసియేషన్ల నుంచి ఇంత మంది న్యాయవాదులు వచ్చి పోటీలను విజయవంతం చేసిన న్యాయవాదులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వచ్చే మ్యాచింగ్ గ్రాంట్ ఫండ్ రావడానికి కషి చేసి హైకోర్టులో రిట్ దాఖల చేసి, హైకోర్టు దగ్గర నుంచి ఉత్తర్వులు పొంది, ఆ ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వం వారు 48 కోట్ల ఫండ్‌ను విడుదల చేసేలా చేసిన ప్రముఖ న్యాయవాది ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్ కుమార్ కుమారుడు చలసాని వెంకట్‌ను అధ్యక్షులవారు, న్యాయవాదులు ఆయనను ఘనంగా సన్మానించారు. న్యాయవాదుల కోసం ఇంతలా కషిచేసి, వారి కుటుంబాలను ఆదుకోవటానికి చేసిన కషిని అభినందిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జస్టిస్ నైనాల జయసూర్య న్యాయవాది వెంకట్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ బార్ ఫెడరేషన్ జాయింట్ సెక్రెటరీ కె సీతారాం తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IX ADDL. DISTRICT JUDGE AT:: MACHILIPATNAM
E.P. No. 819 /2024
in
Arbitration Claim No : 464 /2021
Between:
M/s. SHRIRAM FINANCE LIMITED., (Previously known as M/s. SHRIRAM CITY UNION FINANCE LIMITED,) Machilipatnam Branch.,Rep. by its Chief Business Manager, Mr.Danaboina Srinivasa Rao, S/o. Nagabhushanam ---- **DHR**
AND
Mohammad Shareef and 2 others --- **Jdr's**
To,
JDR No.1
Mohammad Shareef, S/o. Sikindar, Muslim, Aged about 44 Years, R/o. D.No: 1-52-11, Gothulo Millu, Pedana, Krishna Dist-521366. Ph.No: 9848072172
Please take notice that the above E.P. had filed U/or. 21 Rule 54 of C.P.C., for recovery of E.P. amount and the Hon'ble court ordered notice to you and posted the E.P. to 25.11.2025 for your appearance. So you are hereby requested to appear before the above Hon'ble court on 25.11.2025 at 10.30 A.M., in person or through your advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Hon'ble Court)
Kotari. Srinivasa Rao,
Advocate for DHR
Machilipatnam

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
సోమవారం 10 నవంబరు 2025

నేడు కలెక్టరేట్‌లో 'మీకోసం'

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : కలెక్టరేట్ సమావేశ హాలులో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు.

నేడు మెగా హోమియో వైద్య శిబిరం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ రూరల్ మండలం బిల్లపాడు గ్రామంలో కేటీఆర్ ఉమెన్స్ కాలేజీ ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు గ్రామ సచివాలయం వద్ద గుడివాడ హోమియో వైద్య కళాశాల డాక్టర్లుచే మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తారని ఎన్ఎస్ఎస్ నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపునకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఉచిత హోమియో మందులు పంపిణీ చేస్తామని, ఈ అవకాశాన్ని బిల్లపాడు, చిన్నఎరుకపాడు, రామ చంద్ర పురం గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న కూటమి నాయకులు

సింహాద్రి రమేష్ వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-అవనిగడ్డ : చీకటి రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అని ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే బుద్ద ప్రసాద్ కార్యాలయంలో వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు చేసిన విమర్శలను ఖండించారు. చీకటి రాజకీయాలు ఎవరు చేస్తారు నియోజకవర్గ ప్రజలకు తెలుసునన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను ఎవరు తమ కనుసన్నల్లో నడిపారో తెలియనిది కాదన్నారు. డి పి ఆర్ లేకుండా బండి కొల్లలంక బ్యారేజీ టెండర్లు శంకుస్థాపన లేకుండా ఎదురు మొండి బ్రిడ్జి కట్టేస్తున్నామని ఎవరు హడావుడి చేశారో ప్రజలకు తెలుసునన్నారు. నిధులు మీరే తెస్తే వైసిపి పాలనలో కోడూరు రోడ్డు ఎందుకు పూర్తి చేయలేదని వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్ పలుమార్లు అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణం పూర్తి చేయించారని తెలిపారు. జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ఏఎంసి వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, జనసేన రాష్ట్ర మత్స్యకార విభాగం ప్రధాన కార్యదర్శి లంకె యుగంధర్ పాల్గొన్నారు.

బాధితులకు సాయం అందిస్తున్న దృశ్యం

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-కోడూరు : ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన మండల పరిధిలోని పిట్టల్లంకకు చెందిన కైలా శరత్ బాబు కుటుంబానికి వైఎస్సార్సీపీ తరుపున ఆ పార్టీ నాయకులు ఆదివారం రాత్రి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు ఈ ఆర్థిక సహాయాన్ని శరత్ బాబు కుటుంబ సభ్యులకు అందించారు. అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగిలిన ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ గ్రామ కన్వీనర్ మలిశెట్టి వెంకటేశ్వరరావు, గ్రామ ప్రముఖుడు మారుబోయిన పులేంద్రరావు, వైఎస్సార్సీపీ జిల్లా జాయింట్ సెక్రటరీ ఇంకొల్లు శేషగిరిరావు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ భావిశెట్టి పులేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సముద్రాల మాస్టారు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : కోసూరు సముద్రాలు మాస్టారు విద్యాభివృద్ధికి చేసిన సేవలు అభినంద నీయమని పలువురు ప్రముఖులు, ఎంఈఓ లు ప్రశంసించారు. మండల పరిధిలోని అశ్వరావు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ అక్టోబర్ 31న ఉద్యోగ విరమణ చేసిన సముద్రాల మాస్టారు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ఆదివారం అవనిగడ్డ మండల రెవెన్యూ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజానికి భావి భారత పౌరులను తీర్చిదిద్దే అవకాశం ఒక్క ఉపాధ్యాయుడికి మాత్రమే ఉంటుందన్నారు. అటువంటి పవిత్ర కర్తవ్యాన్ని త్రికరణ శుద్ధిగా నిర్వహించిన సముద్రాలు అభినందనీయులని, ప్రతి ఉపాధ్యాయుడు ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్య బోధన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సముద్రాల మాస్టారు దంపతులను శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించారు. కోడూరు ఎంఈఓ టీవీ ఎం రామదాసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, అవనిగడ్డ ఎంఈఓ అన్నపరెడ్డి పిచ్చయ్య, పోస్ట్మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు గుడిసేవ విష్ణు ప్రసాద్, అన్నపరెడ్డి చెంచయ్య, న్యాయవాది ఇమ్మడిశెట్టి లక్ష్మీనారాయణ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు దంపతులు పాల్గొన్నారు.

సముద్రాల దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

దేవాలయ ఈవోకి నగదు అందిస్తున్న దాతలు

దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-పామర్రు : మండల పరిధిలోని పెద్దమద్దాలి గ్రామంలోని శ్రీ ఉద్దండ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం పునర్ నిర్మాణ నిమిత్తం అదే గ్రామానికి చెందిన మిక్కిలినేని మధుసూదన్ రావు భార్య ప్రవద్రశ్రీ 1లక్ష 116 రూపాయలను వితరణగా అందించారు. అదేవిధంగా మిక్కిలినేని రాధాకృష్ణ ఆయన భార్య కృష్ణవేణి జ్ఞాపకార్థం 5,116 రూపాయలను ఈ మేరకు ఆదివారం దేవాలయ కార్యదర్శి జన్ను వెంకటేశ్వరరావుకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ రూరల్ మండలం గుంటకోడూరు గ్రామంలో ఆదివారం రైల్వేస్టేషన్ స్టేషన్ రోడ్ పనులు నిమిత్తం సుమారు రూ.8.50 లక్షలతో శంకుస్థాపన కార్యక్రమాన్ని రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరిజగన్, గ్రామ పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

ఘనంగా నేషనల్ లీగల్ సర్వీసెస్ డే

ప్రజాశక్తి - గుడివాడ : ఆడపిల్లలు తమ మీద జరిగే లైంగిక వేధింపులపై అవగాహన కలిగి ఉండాలని మండల న్యాయసేవాధికార కమిటీ ఛైర్మన్, 11వ జిల్లా అదనపు జిల్లా న్యాయమూర్తి జి. బాల సుబ్రహ్మణ్యం తెలిపారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా ఆదివారం స్టీఫెన్ చిల్డ్రన్స్ హోమ్‌లో న్యాయవిజ్ఞాన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలను ఎవరైనా వేధించినప్పుడు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. 14 సంవత్సరాలలోపు బాల బాలికలు ఎవ్వరూ కూడా చదువుకు దూరంగా ఉండరాదని, విద్య అనేది విద్యార్థుల ప్రాథమిక హక్కు అన్నారు. బాల్య వివాహాలను అరికట్టే విధంగా ప్రతిఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టీఫెన్ చిల్డ్రన్స్ హోమ్ ఆర్గనైజర్ నిరీక్షణరావు, ఒన్‌టౌన్ ఎస్ఐ గౌతమ్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి జి సుబ్రహ్మణ్యం

ఎం. వి. కృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మాజీ మంత్రి కీర్తిశేషులు మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలను పురస్కరించుకొని, ఘంటసాల మండలం ఎండకుదురు గ్రామానికి చెందిన కూటమి నాయకులు నివాళులు అర్పించారు. ఆదివారం అవనిగడ్డ రాజీవ్ సెంటర్లోని వెంకట కృష్ణారావు విగ్రహానికి ఆ గ్రామ నాయకులు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గ సమగ్ర ప్రగతిలో మండలి కుటుంబం పాత్ర కీలకం అని కొనియాడారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు కోన రాజశేఖర్, ఎండకుదురు ఎంపీటీసీ సిద్దినేని కుమార్ రాజా, మండల ఉపాధ్యక్షులు పవన్ కుమార్ పాల్గొన్నారు.

ఆస్తి తగాదాల నేపథ్యంలోనే

అన్నను హత్య చేసిన తమ్ముడు

ప్రజాశక్తి - గుడివాడ : ఆస్తుల విషయంలో బీహార్‌కు చెందిన సొంత అన్నదమ్ములు ఒకరిపై ఒకరు కక్షలు పెంచుకోవడంతో సొంత అన్నను కత్తితో పొడిచి హత్య చేసిన తమ్ముడిని అరెస్టు చేసినట్లు గుడివాడ రైల్వే సిఐ ఎంవి దుర్గారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ తేదీన గుడివాడ రైల్వే స్టేషన్ సమీపంలోని ధనియాలపేట 2 రైల్వేలైన్లు మధ్య గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే డియస్‌పి రత్నరాజు ఆదేశాల మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడు బీహార్‌కు చెందిన వ్యక్తి కావడంతో సెల్ టవర్ డంపు, సిడిఆర్, ఫోన్‌పే ఆధారాలతో సోనుకుమార్‌చౌహాన్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. ఇటీవల గుడివాడ సమీపంలోని పామర్రురోడ్డులో పనిలోకి చేరిన సోనుకుమార్ చౌహాన్ తన అన్న మైసూర్‌లో ఉన్న పప్పుచౌహాన్‌కు కూలీలు ఉన్నారు తీసుకువెళ్ళేందుకు గుడివాడ రావాలని కోరారు. ఈ సమయంలోనే అన్నను హత్య చేసేందుకు పథకం రూపొందించుకుని ఈ నెల 3వ తేదీన తెల్లవారు ఝామున ధనియాలపేట వద్ద ఉన్న 2రైల్వే ట్రాకుల వద్ద అన్న పప్పుచౌహాన్‌ను అనేక చోట్ల కత్తితో పొడిచినట్లు నిందితుడు తెలిపాడని రైల్వే సిఐ తెలిపారు. తన అన్నకు ఆస్తి విషయంలో తగాదాలు ఉండడంతోనే ఈ హత్యను చేసినట్లు విచారణలో తెలియజేసినట్లు తెలిపారు. వారం రోజులలోనే కేసును ఛేదించిన ఎస్ఐలు మహబూబ్ షరీఫ్, శివానారాయణ, ఆర్‌పిఎఫ్ ఏఎస్ఐ షేక్ అక్బర్, సిబ్బందిని అధికారులు అభినందించారు.

గీత కార్మికుడు మృతి

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం నిడుమోలు శివారు వీరాయిలంక గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు నారగాని వెంకటేశ్వరరావు (55) గత వారం ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో పాము కాటు వేసింది. బంధువులు వెంటనే మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. చికిత్స పొందుతూ వెంకటేశ్వరరావు ఆదివారం మతి చెందారు. మృతి చెందిన గీత కార్మికుడు వెంకటేశ్వరరావు కు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. వెంకటేశ్వరరావు భౌతికయాన్ని ఆదివారం వీరాయిలంక గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు పామర్తి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు మురాల అచ్చేశ్వరావు, పామర్తి చినబాబు, సిపిఎం నిడుమోలు శాఖ కార్యదర్శి ఉప్పలపు వెంకటాద్రి, పార్టీ సభ్యులు మద్దుల బసవరావు, కొనకళ్ల రాంబాబు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్లో ఆదివారం ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణిస్తున్న వాహన చోదకులకు గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ వివి సత్యనారాయణ చెలానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే వారికి ఆర్సి, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనా లను నడపాలని తెలిపారు.

సిఐటియు నేత డేవిడ్‌కు నివాళి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : 52 డివిజన్ మల్లికార్జున పేటలో శానిటరీ కార్యాలయం వద్ద ఆదివారం సీఐటీయూ యూనియన్ నాయకుడు ఎం డేవిడ్ రెండో వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యూనియన్ నగర అధ్యక్షులు జ్యోతిబాసుతోపాటు పలువురు యూనియన్ నాయకులు, పారిశుధ్య కార్మికులు హాజరై డేవిడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిబాసు మాట్లాడుతూ కార్మికుల పక్షపాతిగా నిలిచి మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేశారన్నారు. విజయవాడలో సిఐటియు బలోపేతానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐటియు కార్యదర్శి వేల్పూరు సాంబులు, కే వెంకటేశ్వరావు, సిహెచ్ జగదీష్, శివ, శీను, సత్యం, 51, 52 డివిజన్ల మున్సిపల్ కార్మికులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

12న వైసిపి ప్రజా ఉద్యమం ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైసిపి కార్యాలయంలో ఆదివారం వైసిపి పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు దూరం చేస్తుందన్నారు. తమ హయాంలో ప్రభుత్వ వైద్య విద్యను పేద విద్యార్థులకు అందించాలనే దక్పథంతో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతులు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం పిపిపి పద్ధతిలో 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటు భాగస్వామ్యం పేరిట ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు దూరం చేసేందుకు కుట్ర పండుతుందన్నారు. ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ ఈ 12న భవానీపురం బ్యాంక్ సెంటర్ లోని వైయస్ఆర్ విగ్రహం నుండి ఎమ్మార్వో కార్యాలయంకు పాదయాత్రగా వెళ్లి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు, ప్రజలు విరివిరిగా పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వీరాంజనేయ స్వామి గుడిలో అన్న సమారాధన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఆంజనేయ వాగులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో ఆదివారం దేవస్థాన అర్చకులు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి పంచామృత అబిషేకాలు, కుంబాబిషేకం వైభవంగా నిర్వహించారు. కార్తీక వన సమారాధనలో భాగంగా చింతలపూడి వెంకటరమణ (లక్కీ బాబు) ఆధ్వర్యంలో పెద్ద పెద్ద ఎత్తున అన్న సమారాధన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 3 వేల మంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త చింతలపూడి సత్యనారాయణ, చింతలపూడి పవన్ కుమార్, చింతలపూడి వెంకటరమణ ఫ్రెండ్స్ సర్కిల్ తదితరులు పాల్గొన్నారు.

టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : రాష్ట్రంలో సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెయస్‌యస్.ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం విజయవాడలోని యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కెయస్‌యస్.ప్రసాద్.. మాట్లాడుతూ రాష్ట్రంలో సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులు టెట్ పరీక్ష తప్పనిసరిగా ఉత్తీర్ణత అవ్వాలనే సమస్య నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని, విద్యా హక్కు చట్టంలో ఉన్న నిబంధనలు సవరించేందుకు పార్లమెంట్‌లో చట్ట సవరణ చేయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సుప్రీం కోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనకు ఎక్కువ సమయం కేటాయించే విధంగా చూడాలన్నారు. పెండింగ్లో ఉన్న ఒక ఆర్థిక బకాయలు, రిటైరైన ఉద్యోగుల గ్రాట్యూటీ, సరెండర్ లీవ్ బకాయిలు, ఏ.పీ.జీ.ఎల్.ఐ బకాయిలు, పిఎఫ్ పార్ట్ పేమెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సి.హెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు ఐక్యంగా కలిసి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాసరావు, ఎ సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు.

కంచి పీఠాధిపతికి ఆహ్వానం

ప్రజాశక్తి- విజయవాడ సిటీ: కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతీ స్వామి వారిని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వి.కె.శీనా నాయక్ గౌరవపూర్వకంగా కలిశారు. ఆదివారం తాడేపల్లి సమీపంలోని నూతన ఇస్కాన్ ఆలయం వద్ద స్వామి వారిని కలిసిన దేవస్థానం ప్రతినిధులు ఇంద్రకీలాద్రి ఆలయాన్ని సందర్శించాలని ఆహ్వానం పలికారు. తమ ఆహ్వానాన్ని మన్నించిన స్వామిజి.. ఒకటి, రెండు రోజుల్లో దుర్గమ్మ సన్నిధికి విచ్చేసే అవకాశముందని చైర్మన్, ఈవో తెలిపారు. శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామిజిని ఆహ్వానించిన వారిలో ఆలయ స్థానాచార్యులు వి.శివ ప్రసాద్ శర్మ, ఆలయ వైదిక కమిటీ సభ్యులు ఉన్నారు.

ప్రకృతిని పరిరక్షించడమే వన సమారాధనల ధ్యేయం : ఎంపి

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : ప్రకృతిని పరిరక్షించడమే వనసమారాధనల ప్రధాన ధ్యేయమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఎస్.కె.సి.వి ట్రస్ట్ ప్రాంగణంలో కార్తీకవన సమారాధన, వనభోజన కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సమైక్యతకు, మానవ సంబంధాలు పెంపొందించుకోవడానికి కార్తీక సమారాధనలు దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా గానుగ పరిశ్రమ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేసి జీవనోపాధి కల్పించాలని అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం నాయకులు ఎంపి, ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్రా వాసు, గొల్లపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మైనపల్లి రాజ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ట్రైనీ ఐఎఎస్‌ల క్షేత్ర పర్యటన

ప్రజాశక్తి-విజయవాడ : క్షేత్ర పర్యటనలో భాగంగా ట్రైనీ ఐఎఎస్‌లు జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భౌగోళిక, సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అవగాహన పెంపొందించుకోవాలని.. ఈ అవగాహన ముందుందు విధి నిర్వహణకు ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ముస్సోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్లో శిక్షణ పొందుతున్న 20 మంది ట్రెయినీ ఐఎఎస్ అధికారులు మూడు బృందాలుగా ఈ నెల 10 నుంచి 15వ తేదీ వరకు ఎన్టీఆర్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ట్రెయినీ ఐఎఎస్‌లకు కలెక్టర్ జి.లక్ష్మీశ ఆదివారం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి సమావేశం నిర్వహించి.. ఫీల్డ్ స్టడీ అండ్ రీసెర్చ్ ప్రోగ్రామ్ (ఎఫ్ఎస్ఆర్పీ) కింద ఆరు రోజుల క్షేత్ర పర్యటనను విజయవంతంగా పూర్తి చేసేందుకు మార్గనిర్దేశం చేశారు. క్షేత్ర పర్యటనలో రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, పోలీస్, విద్య, వైద్య ఆరోగ్యం... ఇలా వివిధ శాఖల అధికారులతో సమావేశాలతోపాటు స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధన దిశగా క్షేత్రస్థాయిలో ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న అభివద్ధి కార్యక్రమాలు, పథకాలపై అవగాహన పెంపొందించేలా నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు వంటి వాటి సందర్శనతో పాటు స్వయం సహాయక సంఘాలు, హస్తకళాకారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులతో సమావేశాలతో ఆయా ప్రాంతాల సంస్కృతీ సంప్రదాయాలు, సామాజిక ఆర్థిక పరిస్థితులు, సహజ వనరుల నిర్వహణ తదితరాలపైనా అవగాహన పెంపొందించుకునేలా చూడాలన్నారు. సమావేశంలో డీఆర్ఎప పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి -విజయవాడ సిటీ : విద్యాధరపురం అరవింద వీధిలోని బెజవాడ రాజారావు హైస్కూల్‌లో సైబర్ సెక్యూరిటీ నేరాలు, మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ అనూష విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు పోస్ట్ చేయడం, ఇతరులకు షేర్ చేయడం గానీ చేయవద్దని సూచించారు. వ్యక్తిగత సమాచారం దొంగిలించి ఫోటో మార్ఫింగ్‌కు పాల్పడే నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. విద్యార్థులు విలువైన సమయాన్ని ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ చాట్‌లతో వధా చేసుకోవద్దని హితవు పలికారు. బాల్య వ్యూహాలు చట్టరీత్యా నేరమని, ఒకవేళ ఎవరైనా బాల్యవివాహాలను ప్రోత్సహించినట్లయితే 112 నెంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బెజవాడ రాజారావు స్కూల్ ప్రిన్సిపల్ కే. ఎల్ ప్రసన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెగా వెంచర్‌కు 'ఎస్ఆర్‌కె శ్రీ సిటీ సౌభాగ్య' శ్రీకారం

- మేనేజింగ్ డైరెక్టర్ మందలపు హనుమంతరావు

విజయవాడ : కంకిపాడు దగ్గర నెపల్లిలో ఓపెన్ ప్లాట్స్, ఇండిపెండెంట్ హౌస్‌లను అందుబాటులోకి తెస్తున్నట్లు ఎస్ఆర్‌కె శ్రీ సిటీ సంస్థ ఎండి మందలపు హనుమంతరావు తెలిపారు. గన్నవరం ఎయిర్ పోర్ట్‌కి 10 కిలో మీటర్ల దూరంలో ఈ నెప్పల్లి వెంచర్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వెంచర్‌కు కేవలం 5 నిమిషాల దూరంలో శ్రీ చైతన్య కాలేజీ, 5 నిమిషాల దూరంలో ఉయ్యూరు మున్సిపాలిటీ ఉంటుందని, ప్రస్తుతం నాలుగు లైన్ల రోడ్లుగా ఉన్న నేషనల్ హైవే అతి త్వరలోనే ఆరు లైన్ల రోడ్లుగా అభివృద్ధి కాబోతోందని వెల్లడించారు. నెప్పల్లికి దగ్గర్లోనే అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వస్తుందని తెలిపారు. మచిలీపట్నం నేషనల్ హైవే కలిసే చోట, న్యూయార్క్ ఫ్రాన్స్ దేశాల్లో ఉన్నట్లు బటర్ ఫ్లై జంక్షన్ ఏర్పాటు కాబోతుందన్నారు.

ప్రాజెక్ట్ ప్రత్యేకతలు : నిరంతరం రవాణా సౌకర్యాలు, వంద శాతం వాస్తుతో ఇంటి నిర్మాణం, 40 అడుగుల సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్, నిరంతర విద్యుత్ సదుపాయం, పిల్లలు ఆడుకోవడానికి ఆట స్థలం, వెంచర్ చుట్టూ కాంపౌండ్ వాల్, వాకింగ్ ట్రాక్స్, ఎల్ఈడి తో వీధి దీపాలు, 24/7 సెక్యూరిటీ సదుపాయం ఉంటుందని తెలిపారు. ఆలస్యం చేయకుండా వెంటనే మీకు కావాల్సిన ఫ్లాట్స్, విల్లాలను వెంటనే బుక్ చేసుకోవచ్చున్నారు. విజయవాడలో బందర్ రోడ్డు అనుకొని, కంకిపాడు మండలం నెపల్లి గ్రామంలో 'శ్రీ సిటీ సౌభాగ్య' పేరుతో 22 ఎకరాల విస్తీర్ణంలో ప్రతిష్టాత్మక వెంచర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. విల్లాస్‌ల నిర్మాణంతోపాటు ఇండిపెండెంట్ హౌస్‌లకు ఆదివారం భూమి పూజ చేసినట్లు చెప్పారు. ఈ వెంచర్ మరింత రెసిడెన్షియల్/ నివాసయోగ్యమైన ప్రాంతంగా అభివృద్ధి చెంది, కస్టమర్ల మన్ననలను పొందుతామని సంతోషం వ్యక్తం చేశారు.

స్వచ్ఛ సుందర చల్లపల్లి అందరికీ ఆదర్శనీయం

- ఘనంగా 11వ వార్షికోత్సవం

ప్రజాశక్తి-చల్లపల్లి : స్వచ్ఛతకు మారు పేరుగా నిలిచిన చల్లపల్లి గ్రామం అందరికీ ఆదర్శనీయమని, అందుకు కృషి చేసిన డాక్టర్ డిఆర్‌కె ప్రసాద్ అభినందనీయులని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి కృష్ణయ్య అన్నారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి 11 వ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ డికె బాలాజీ, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి స్వచ్ఛ సుందరపల్లి చల్లపల్లి గ్రామాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న స్వచ్ఛత కార్యక్రమాలను వారు నేరుగా పరిశీలించారు. తొలుత చైర్మన్, జిల్లా కలెక్టర్ మచిలీపట్నం నుండి జాతీయ రహదారి 216 లో వెళుతూ చల్లపల్లి గ్రామ ప్రవేశ మార్గంలో విద్యుత్ దీపాలను స్విచ్ ఆన్ చేసి వెలిగించారు. అనంతరం వారు చల్లపల్లి గ్రామంలో ఎన్టీఆర్ పార్కును సందర్శించి పారిశుధ్య కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయని ఐఆర్‌సిఎస్ చైర్మన్, స్వచ్ఛ సుందరపల్లి చల్లపల్లి రూపకర్త డాక్టర్ డి.ఆర్.కె ప్రసాద్,డాక్టర్ పద్మావతి లను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ఉద్యోగులు, వ్యాపారస్తులు, డాక్టర్లు తదితర వివిధ రకాల వత్తులలో ఉన్న వారందరూ గ్రామం బాగు కోసం ప్రతిరోజు తెల్లవారుజామున ఒకటిన్నర గంట సేపు స్వచ్ఛందంగా స్వచ్ఛ సుందరపల్లి కార్యకర్తలుగా ముందుకు వచ్చి స్వచ్ఛత కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. చల్లపల్లి గ్రామంలోని సుందరంగా తీర్చిదిద్దిన శ్మశాన వాటికను పరిశీలించారు. అనంతరం చెత్త నుండి సంపద కేంద్రం కంపోస్ట్ యార్డును పరిశీలించారు. అనంతరం మండలి చల్లపల్లి నారాయణరావు నగర్ కాలనీలోని ముస్లిం శ్మశానంలో డాక్టర్ పద్మావతి ఆర్థిక సహాయం రూ.11.50 లక్షలతో నిర్మించిన ముఖ ద్వారం, , జనాజా నమాజ్ షెడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించి స్వచ్ఛత కార్యక్రమాలను మరింత ముమ్మ రంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏవి గురునాథరెడ్డి 2 లక్షల రూపాయలు డాక్టర్ కాలేషావల్లి లక్ష రూపాయలు సుందర చల్లపల్లికి విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వచాంధ్ర మిషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, చల్లపల్లి గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, డిప్యూటీ సీఈఓ ఆనందకుమార్, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీరు శ్రీనివాస్, స్వచ్ఛ సుందరపల్లి చల్లపల్లి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నేత్రదానం

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని పిట్టలంకకు చెందిన చిరివెళ్ల పాండురంగారావు (80) నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. పాండురంగారావు వృద్ధాప్యంతో ఆదివారం తెల్లవారుజామున పిట్టలంకలోని తన స్వగృహంలో మరణించారు. విషయం తెలుసుకున్న జర్నలిస్ట్ పుట్టి శ్రీనివాసరావు మృతిని కుమారుడు యానాదిరావ్, కోడలు పావని, కుమార్తెలు, ఆ అల్లుళ్ళు రాజ్యలక్ష్మి, ధనలక్ష్మి, అనిల్ కుమార్, ధనరాజ్‌లను సంప్రదించి నేత్రదానం పట్ల అవగాహన కల్పించి నేత్రదానానికి ఒప్పించారు. దీనితో సుదర్శి మానవతా సేవా సంస్థ నిర్వాహకులు తలసిల రఘు శేఖర్ ద్వారా విజయవాడలోని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశా లను సంప్రదించగా వారు వచ్చి పాండు రంగారావు నేత్రాల నుంచి కార్నియాను సేకరించి తీసుకెళ్లారు. తమ సంస్థ ద్వారా 249 వ నేత్రదానం చేయించినట్లు నిర్వాహకులు తెలిపారు.

అన్నప్రసాద వితరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రముఖ పారిశ్రామి కవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు సహకారంతో మాలధరించిన స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అవనిగడ్డలో ఉన్న శ్రీ లంకమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా దాతల సహకారంతో మాల ధరించిన స్వాములకు ఆదివారం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీనివాస్ అందుబాటులో లేకపోవడంతో ఆయన సోదరుడు విక్కుర్తి రాంబాబు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివార్లకు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా రాంబాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాశక్తి-పామర్రు : ఆంధ్రప్రదేశ్ 104 (ఎంఎంయు) ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) కృష్ణా జిల్లా సర్వసభ్య సమావేశం పామర్రు సిఐటియు కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ.మురళి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు విఆర్. ఫణికుమార్ హాజరై మాట్లాడుతూ 104 వాహనాల్లోని ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని, గత కాంట్రాక్టు కంపెనీ "అరబిందో" నుండి రావలసిన గ్రాట్యుటీ, ఈ.ల్ బకాయిలను ప్రభుత్వం ఇప్పించాలని కోరారు. ప్రస్తుత యజమాన్యం"భవ్య హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ కూడా ఇప్పటివరకు నియమా నియామక పత్రాలు,పే స్లిప్పులు ఇవ్వకుండా తీవ్రమైన ఒత్తిడి చేస్తూ పని చేయించుకుంటున్నరని వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా యూనియన్ పలు సమస్యలపై ఏక తీర్మానం చేసింది. 104 సంస్థలో ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయా లని, ఫార్మసిస్టులను నియమించాలని, అవుట్సోర్సింగ్ జీవో 7 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలని, పిఎఫ్,ఈఎస్ఐ సంబంధించి యజమాన్యం వాటా సక్రమంగా చెల్లించాలని, ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఓ గంగాధర్ మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4న విశాఖపట్నం లో జరిగే సిఐటియు ఆల్ ఇండియా మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ డి.వినయ్ జిల్లాలోని అన్ని మండలాల 104 సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మండలి వెంకట్రాం

నడకతో ఆరోగ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉదయపు నడకతో ఆరోగ్యం, ఆహ్లాదం లభిస్తాయని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో దివి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్లకు వాకింగ్, రన్నింగ్, సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వాకర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలను ప్రారంభించిన వెంకట్ రామ్ మాట్లాడుతూ వాకర్స్ ట్రాక్, గ్రౌండ్ అభివద్ధి, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఆర్ రాఘవరావు, అధ్యక్షు లు పర్చూ రీ రాఘవేంద్రరావు, ట్రెజరర్ వడ్లమూడి శశి కుమార్, ఎంఈఓ రామదాసు, పీఈటీలు జివిన్బి గోపాల్, అవనిగడ్డ సబ్ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు బిపిఎల్ ప్రసాద్, బి. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గుంపులుగా ఉన్న కోతులు

కౌతవరంలో కోతుల బెడద

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కౌతవరంలో కోతులు అధికమవుతున్నాయి. ఇవి ప్రధాన రహదారుల వెంబడి రాకపోకలు సాగించే ప్రయాణి కులు, వాహన చోదకులను బెదిరిస్తున్నాయి. స్థానికులకు కూడా వీటి భయం తప్పటం లేదు. దారి వెంబడి వెళ్లే ప్రతి ఒక్కరికీ కూడా వీటి నుంచి పాట్లు తప్పటం లేదు.

కొండలమ్మ దేవస్థానంలో యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరంలో ఉన్న కొండ లమ్మ అమ్మ వారిని ఆదివారం అధిక సంఖ్యలో యాత్రికులు దర్శించు కున్నారు. సుమారు 8వేల మంది యాత్రి కులు అమ్మవారిని దర్శించుకొని వారి మొక్కు బడులను తీర్చు కున్నారు. మహిళా భక్తులు అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించారు. భక్తులకు ఏ విధమైన అసౌక ర్యాలు కలుగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే మోహన్ లు ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ వి.వి సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మండవ కిరణ్మయి దర్శించుకున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వా హణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు సత్కరించి ప్రసాదాలను అందజేసి చిత్రపటాన్ని బహుకరించారు.

భీమేశ్వర ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక బంటుమిల్లి రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత భీమేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీదేవి శరన్నవ రాత్రి మహో త్సవ ములు అత్యంత వైభవంగా నిర్వహించిన సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 9000 మంది అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆలయ ఇఓ కందులు వేణుగోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటి ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు చేకూరి జగన్మోహన్‌రావు, జనసేన ఇంచార్జి బురగడ్డ శ్రీకాంత్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పడిపూజా మహోత్సవం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం నడకుదురురోడ్డులోని ఆర్.కే. ఫంక్షన్ హాలులో రావెళ్ల కృష్ణ సేవా సమితి చైర్మన్ రావెళ్ళ ఉదయ్ కుమార్ (18వ పడి) గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజా మహోత్సవం, 18 మెట్ల కలశ పూజా కార్యక్రమం శోభాయమానంగా జరిగాయి. మధు నంభూద్రి విచ్చేసి రావెళ్ళ ఉదయ్ కుమార్ దంపతులచే అయ్యప్పకు 18 రకాలతో అయ్యప్ప స్వామి వారికి అభిషేకం, మహాపడి పూజ, 18మెట్ల పూజ జరిపించారు. డప్పు శ్రీను గురుస్వామి, బాలాజీ గురుస్వామిచే భజనా కార్యక్రమం ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లింది. అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ - సాయి సుప్రియ దంపతులు విచ్చేయగా మధు నంభూద్రి వారిని ఘనంగా సత్కరించి అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందచేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నానీ), పీఏసీఎస్ చైర్మన్లు మల్లుపెద్ది దుర్గా మహేష్, గుత్తికొండ వంశీకష్ణ, సీనియర్ నాయకులు దోనేపూడి గోపీకృష్ణ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, ఎస్ఐ సుబ్రహ్మణ్యం, ప్రముఖులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మహోత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : దశాబ్దాల చరిత్ర కలిగిన గుడ్లవల్లేరు గంగానమ్మ అమ్మవారి సంబర మహోత్సవ వేడుకలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు సంబరాల్లో అత్యధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. దేవస్థాన అభివద్ధి కమిటీకి చెందిన ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొసరాజు బాపయ్యచౌదరి, నెహ్రూ పశు వుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, డైరెక్టర్లు వల్లభనేని కష్ణప్రసాద్(నాని), పోలవరపు వెంకట్రావు, మురాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు ఛిద్రం.. ప్రయాణం ఇబ్బందికరం

ప్రజాశక్తి - తిరువూరు

తిరువూరు మండలంలో రహదారులు అధ్వానంగా మారాయి. కనీసం మరమ్మతులకు నోచుకోక గోతులమయంగా మారాయి. ప్రధానంగా ఆర్అండ్‌బీ రోడ్లు తారు, కంకర లేచిపోయి గుంతలమయమై వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఆర్అండ్‌బీ అధికారులకు కనీస మరమ్మతులు చేయిద్దామనే ఆలోచలో కూడా లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లకు కనీసం మరమ్మతులైనా చేయాలని అర్ అండ్ బి కార్యాలయానికి వెళ్ళినా డిఇఇ ఉండరనే ఆరోపణలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. తిరువూరు నుండి గంపలగూడెం మీద మధిర వెళ్లే ప్రధాన రహదారి పెద్ద పెద్ద గుంతలుగా మారి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈ రోడ్డులో చింతలపాడు వద్ద మూలమలులో వర్షపు నీరు బయటకు వెళ్లే వీలులేక రోడ్డుపైనే నీరు నిల్వ ఉండడంతో వాహనచోదకులు ప్రయాణించేందుకు నరకం చూస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు బురద గోతుల్లో పడి గాయాలపాలవు తున్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన రహదారులు అధ్వానస్థితికి చేరుకుని ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లోని తారురోడ్డు పూర్తిగా దెబ్బతిని బీటీ రోడ్డు ఆనవాళ్లు కూడా కన్పించడం లేదు.

తిరువూరు బైపాస్ రోడ్డు నుంచి కోకిలంపాడు, సొబ్బాయిగూడెం వరకు, విస్సన్నపేట రోడ్డు లక్ష్మీ పురం నుండి కొత్తకోకిలంపాడు, కోకిలంపాడు వరకు, తిరువూరు నుండి అక్కపాలెం వరకు, ఎర్రమాడు నుండి కొమ్మిరెడ్డిపల్లి, ముస్తికుంట్ల అడ్డ రోడ్డు వరకు, పీ.టి.కొత్తూరు నుండి చిట్టేల, చౌటపల్లి, జి. కొత్తూరు వరకు, రాజుగూడెం నుండి పెద్దవరం వరకు, ఎర్రమాడు నుండి వెన్న వల్లి వరకు, మునకుళ్ళ నుండి ఎర్రబోయి నపల్లి వరకు, పల్లెర్లమూడి నుండి పోలిశెట్టిపాడు వరకు, మల్లేల నుండి వలంపట్ల వరకు, వావిలాల నుండి గొల్లపూడి, ఆర్లపాడు మీదగా ఊటుకూరు వరకు అర్అండ్‌బి రహదారుల్లో ప్రయాణం చేయాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బదులు పడుతున్నారు. చినుకు పడితే రోడ్లు ఛిద్రంగా తయారవుతున్నాయి. తారు, కంకర పూర్తిగా లేచిపోయి ఉండటమేక కుండా అనేకచోట్ల రోడ్డు మార్జిన్ కోసుకుపోయి ఎదురుగా వాహనం వస్తే తొలిగే వీలులేకుండా పోతుంది. రాత్రి సమయాలలో ద్విచక్రవాహనదారులు గుంతలు సక్రమంగా కనపడక వాటిలో పడి గాయాల పాలవుతున్నారు. సంవత్సరాల తరబడి మరమ్మతులు కూడా నోచుకోక పోవడంతో ఆయా రోడ్లపై ప్రయాణం చేయాలంటేనే కష్టంగా ఉందని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్ల దుస్థితి పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నక్రమంలో అధికారులు స్పందించి రోడ్ల అభివద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

జోగి రమేష్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి జోగి రమేష్‌ను నకిలీ మద్యం కేసులో అక్రమంగా అరెస్టు చేయడం తగదని వైఎస్ఆర్ సీపీ ఎస్సి సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యేసు రాజు అన్నారు. జోగి రమేష్ కుటుంబ సభ్యులను ఆయన ఆదివారం పరామర్శించారు. అనంతరం యేసు రాజు మీడియాతో మాట్లాడుతూ నకిలీ మద్యం వ్యవహారాన్ని బయట పెట్టారన్న కక్షతోనే జోగి రమేష్‌పై అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. అక్రమ కేసులకు వైసిపి భయపడదని తెలిపారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ ప్రకాష్, పోలిమెట్ల శరత్ బాబు, గుడిసె శ్యాంబాబు, మంద జక్రిధర్, మేడపాటి నాగిరెడ్డి, గరికపాటి శ్రీదేవి, మిక్కిలి శరభయ్య, నల్లమోతు దయాకర్, రెంటపల్లి నాగరాజు, కొలగాని శ్రీనివాస్, ప్రకాష్, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయానికి విరాళాలు

ప్రజాశక్తి-గంపలగూడెం: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నెమలి శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో భక్తుల అవసరార్థం మంచినీటి సరఫరా కోసం రూ.35 వేలు, నిత్యాన్నదానానికి రూ.40 వేలు విరాళాలు వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య తెలిపారు. తెలంగాణ ఖమ్మం పట్టణానికి చెందిన కోటి రామకృష్ణ, పద్మావతి కుమారుడు శరణ తేజ ఈ విరాళాలు అందజేసినట్లు వివరించారు.

అడవి పంది మాంసం అమ్మకాల కలకలం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం కేతవీరునిపాడు గ్రామంలో అడవి పంది మాసం అమ్మకాలు జోరుగా సాగుతోంది. గ్రామానికి చెందిన కొందరు గ్రామ శివారులో కరెంట్ తీగలు పెట్టి అడవి పందులను వేటాడి చంపుతున్నారు. మాంసం విక్రయానికి సిద్ధం చేస్తున్నారు. అడవి పంది మాసం తింటే ఆరోగ్యంగా ఉంటారని, వ్యాధులు దరిచేరవని ప్రచారం చేస్తూ అధిక ధరలకు అమ్ముతున్నారు. అడవి పందుల కోసం ఏర్పాటు చేసే విద్యుత్ తీగల వల్ల స్థానికులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అటవీ శాఖ, విద్యుత్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సిపిఎం నాయకులు హనుమంతరావు మృతి

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు, ఫెర్టిలైజర్స్ వ్యాపారి కాపా హనుమంతరావు ఆదివారం మృతి చెందారు. హనుమంతరావు మరణ వార్త తెలిసిన వెంటనే సిపిఎం మండల కమిటీ కార్యదర్శి చాట్ల రవి, పార్టీ సీనియర్ సభ్యులు వట్టికొండ పార్థసారథి, కోడూరు పిచ్చేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోట కళ్యాణ్, చనుమోలు సైదులు, యార్లగడ్డ జోయ, సిపిఐ నాయకులు వట్టి కొండ పార్థసారథి, టిడిపి నాయకులు కాప రాంబాబు, దాములూరి హనుమంతరావు, దాములూరు మధుసూదన్‌రావు, కొండ్ర గంట్ల శ్రీనివాసరావు, రైతు నాయకులు భారత రెడ్డి, తమ్మిశెట్టి వీరబాబు, తమ్మిశెట్టి ఏడుకొండలు, పశువులేటి సాయిబాబు తదితరులు సంతాప తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మునేరు చెంతనే ఉన్నా.. తీరని దాహార్తి

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణానికి మునేరు చెంతనే ఉన్నా పట్టణ వాసులు తాగునీటికి ఇబ్బందిపడుతున్నారు. ఇటీవల వచ్చిన తుపాను వల్ల మునేరు రావటంతో పంపులు పూర్తిగా నీట మునిగి వరద పట్టింది. దీంతో ప్రజలకు తాగు నీరు పంపుల ద్వారా వారానికి ఒకసారి కూడా అందటం లేదు. పట్టణంలో 40 వేలకుపైగా జనాభా ఉన్నారు. వీరికి సరిపడా తాగునీరు సరఫరా కాకపోవటంతో మినరల్ వాటరు కొనుగోలు చేసి దాహార్తి తీర్చుకుంటున్నారు. ప్రజలకు నిరంతరం మంచినీళ్లు ఇవ్వటంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. ట్యాంకర్ల ద్వారా మొక్కుబడిగా మునేరు నుండి నందిగామ, కీసర ద్వారా ప్రజలకు నీరు అందిస్తున్నారు. కృష్ణా నది నీరు కాత్రేనిపాడు నుంచి నందిగామకు సరఫరా అవుతుండడం వల్ల ఆ ప్రాంత ప్రజలకు తాగునీటి కష్టాలు కొంతమేరకు తగ్గుతుంది. కానీ శాశ్వత పరిష్కారం చూపడంలేదు. 2014లో చందర్లపాడు మండలం గుడిమెట్ల వద్ద నుంచి నందిగామకు కష్ణా నది నీరు తీసుకువచ్చారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నిలిచి పోయిన శ్వాశత మంచినీటి పథకానికి ప్రస్తుతం టెండర్లు పిలిచారు. ఈ పనులు పూర్తయితే పట్టణ వాసులకు తాగునీటి సమస్య పరిష్కారమవుతుంది. నందిగామకు శాశ్వత మంచినీటి పథకానికి రూ.106 కోట్లు మంజూరు టెండర్లు పిలిచారు. దీనిలో రూ.86 కోట్లు మంజూరు చేయగా 2010 ఫిబ్రవరిలో శంకుస్థాపన చేశారు. అనంతరం వైసిపి ప్రభుత్వంలో టెండర్లు రద్దు చేసి రెండోసారి శంకుస్థాపన చేశారు. బిల్లులు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టరు పనులు నిలిపివేశారు. ఈ పథకం పూర్తయితే పట్టణవాసులకు తాగునీరు సమస్య ఉండదు. టెండర్ల పరిశీలన అనంతరం పనులు చేపడతామని ఎఇ శ్రీనివాస్ తెలిపారు. ఎంపి కేశనేని శివనాథ్, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఈ పథకానికి మళ్ళీ అంచనాలు తయారు చేశారు.

నూతన ఎస్ఐగా శ్రీను బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పోలీస్ స్టేషన్‌కు సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్ శ్రీను ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన బి మోహన్‌రావు నందిగామకు బదిలీపై వెళ్లగా.. గంపలగూడెం నుండి శ్రీను రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

వ్యవసాయ విద్యుత్ వేళల్లో మార్పులు

ప్రజాశక్తి-గంపలగూడెం

మండలంలోని కనుమూరు లీడర్‌కు చెందిన వ్యవసాయదారులకు త్రీఫేస్ కరెంటు వేళలు మార్పు చేసినట్లు గంపలగూడెం ఎఇ సిహెచ్.శ్రీనివాస్ తెలిపారు. నూతన లైన్ల పునరుద్ధరణ నేపథ్యంలో కొంత మార్పు చేసినట్లు వెల్లడించారు. సోమవారం తెల్లవారుజామున 4 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా చేయబడుతుందని, ఈ విషయాన్ని రైతన్నలు గ్రహించాలని కోరారు.

అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలి

ప్రజాశక్తి-విజయవాడ : భూమి కోసం గుర్తు కోసం ఈ దేశ విముక్తి కోసం సాగిన పోరాటంలో అమరులైన వారికి సంస్మరణ సభలు నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో సంస్కరణ సభ జరిగింది. ముందుగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభలో నగర కార్యదర్శి ఎం.రామకృష్ణ మాట్లాడుతూ శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటం, నక్సల్ బరి, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు ఎంతో స్ఫూర్తినిచ్చాయని తెలిపారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ఉద్యమకారులను హత్య చేస్తున్నారన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి హరి కృష్ణారెడ్డి, బీసీ డబ్ల్యూయు జిల్లా కార్యదర్శి షేక్ మీరవాలి, పెద్దిరాజు, ఇఫ్టూ నగర అధ్యక్షులు కె. రవీంద్ర, పి ఓ డబ్ల్యు నగర అధ్యక్షులు ఆసియా మాట్లడారు. అరుణోదయ రాష్ట్ర సహాయకారదర్శి శ్రీను విప్లవ గీతాలను ఆలపించారు. ఈ సభకు ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు కెవి రమణ అధ్యక్షత వహించారు.

యాదవ్ కార్పొరేషన్‌ను అమల్లోకి తేవాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రాష్ట్రంలో యాదవ కార్పొరేషన్ తక్షణమే అమల్లోకి తేవాలని అఖిల భారత యాదవ సంఘం జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని యాదవ ప్రముఖులను శ్రీకృష్ణ డాల్ఫిన్ రెస్టారెంట్ ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేకల రాములు మాట్లాడుతూ యాదవ కార్పొరేషన్ తక్షణమే అమల్లోకి తేవాలని, కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రంలోని యాదవులంతా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యాదవ సంఘం ప్రముఖులు పచ్చిపాల నాగేశ్వరరావు యాదవ్, శీలం నాగయ్య, న్యాయవాది మెట్టెల వీరాంజనేయులు, మార్తివీర కృష్ణ యాదవ్, కౌన్సిలర్లు గొట్టే నాగరాజు, పేరమ్ సైదేశ్వర రావు, పాల్గొన్నారు.

సామినేనిని కలిసిన నూతన కమిటీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ సేవ సమితికి నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ సభ్యులు ఆదివారం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభానును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఉదయభాను నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సమితి తరుపున చేస్తున్న, చేయబోతున్న కార్యక్రమాల గురించి కమిటీ సభ్యులు ఉదయభానుకి వివరించారు.

ట్రాఫిక్ చక్రబంధంలో మోపిదేవి

- రహదారులపైనే వాహనాలు నిలిపివేతతో ఇబ్బందులు

ప్రజాశక్తి- మోపిదేవి : మోపిదేవిలో రహదారులపై ఎటు చూసినా నిలిచి ఉన్న వాహనాలతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతోంది. మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసిన భక్తులతో రహదారులన్నీ కిక్కిరిస్తున్నాయి. అవనిగడ్డ నుంచి మోపిదేవి, మోపిదేవి నుంచి చల్లపల్లి వెళ్లే ప్రధాన జాతీయ రహదారికి ఇరువైపులా ఆక్రమణలకు గురికావడంతో వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలం అంతంతమాత్రంగా ఉండటంతో రహదారిల పైనే వాహనాలు నిలపాల్సి వస్తోంది. ఆదివారం, మంగళవారంలతోపాటు ప్రస్తుతం కార్తీకమాసం విశేషం కావడంతో వేలాదిగా భక్తులు తరలివచ్చారు. భక్తులు తరలివచ్చిన వాహనాలు నిలుపుకునే సౌకర్యం లేకపోవడంతో రహదారుల వెంబడి నిలిపి వెళుతున్నారు.

రోడ్డుపై వాహనాల రద్దీ

మోపిదేవిలోని ప్రధాన జాతీయ రహదారి వెంబడి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొల గించి నట్లయితే భక్తులకు వాహనాలకు కొంతమేర ఇబ్బం ది లేకుండా ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు.

పామర్రులో ట్రాఫిక్ కష్టాలు

ప్రజాశక్తి-పామర్రు : స్థానిక చల్లపల్లి రోడ్‌లో అడ్డదిడ్డంగా వాహనాలు నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు జాతీయ రహదారే అయినప్పటికీ ఇక్కడ ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతం నాలుగు రోడ్ల సెంటర్ కు దగ్గరగా ఉండటం వల్ల వచ్చే పోయే వారు తమ వాహనాలను జాతీయ రహదారి పైనే ఆపి వారి పనులు చూసుకుంటున్నారు. ఈ రోడ్లో ఎటువంటి ట్రాఫిక్ నిబంధనలు లేకపోవడం పోలీసుల నిఘా కూడా కొరవడటంతో వాహనదారులకు మరింత చులకనగా మారింది. ఉదయం 7 గంటల నుండి ఇక్కడ ట్రాఫిక్ సమస్య మొదలవుతుంది. ఈ రహ దారిలో ఎడమవైపున వెళ్లాల్సిన వాహనాలు కుడి వైపున ఎదురెదురుగా కూడా వస్తాయి. ఈ నాలుగు రోడ్ల సెంటర్లోనే చల్లపల్లి అవనిగడ్డ వైపు వెళ్లే ప్రయాణికులకు బస్ స్టాప్ ఉన్న కారణంగా రద్దీ మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ రోడ్ లోనే కూరగాయల మార్కెట్ ఉన్న కారణంగా కూరగాయలు తెచ్చే వాహనాలు ఆగుతాయి.అ క్కడే ఆర్టీసీ బస్సులు ఆగుతాయి. అక్కడే ఆటో స్టాండ్ కూడా ఉంది. వీటికి తోడు వచ్చే పోయేవారు అడ్డదిడ్డంగా నిలిపే వాహనాలు, రోడ్డు మీదకు వ్యాపార దుకాణాల ఆక్రమణ చిరు వ్యాపారస్తుల బళ్ళు షరా మామూలే. పాదాచారులు సైతం ఈ రోడ్డు మీద వెళ్లాలంటే తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తుంది. సంబంధిత అధికారులు నిబంధనల బోర్డులు ఏర్పాటు చేసి ట్రాఫిక్ పోలీస్ విధులను నిర్వర్తించడం వల్ల సమస్య పరిష్కారం అవుతుందని స్థానిక ప్రజలు అంటున్నారు.

పోస్టరు ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

'ప్రజా ఉద్యమం' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పామర్రు : మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12న నియోజకవర్గ కేంద్రాలలో చేపట్టపోతున్న వైయస్ఆర్ సిపి ప్రజా ఉద్యమం పోస్టర్‌ను ఆ పార్టీ నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. స్థానిక వైయస్ఆర్ సిపి కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి పెయ్యాల రాజు,మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆరేపల్లి శ్రీనివాసరావు,గ్రామ సర్పంచ్ కే కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

జీతాలందక 'డైట్' ఉపాధ్యాయుల ఇబ్బందులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణా సంస్థ(డైట్)లో పనిచేసి జీతాలు తీసుకోవలసిన ప్రిన్సిపాల్ వేరే జిల్లాలో డీఈఓగా విధులు నిర్వహించటంతో ఇక్కడి డైట్ సమస్యలకు నెలవుగా మారింది. ముఖ్యంగా డైట్‌లో అధ్యాపకులకు ప్రతి నెలా జీతాలందక అధ్యాపకుల కుటుంబాలు ఆకలి కేకలు పెడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. సెంట్రల్ స్పాన్సర్ట్ స్కీమ్ కింద డైట్‌లలో పని చేసేవారికి జీతాల్లో 60శాతం కేంద్ర ప్రభుత్వం, 40శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాల కింద ఇస్తున్నారు. కాని ఆ జీతాల ఫైళ్లపై సంతకాలు చేయవలసిన ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ సలీమ్ భాషా మాత్రం డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో డీఈఓగా పని చేస్తున్నారని బాధిత అధ్యాపకులు, కార్యాలయ సిబ్బందిలో కొందరు ఆరోపిస్తున్నారు. వందలాది కిలోమీటర్ల దూరంలో వేరే జిల్లాలో పనిచేస్తున్న ఆయన ఇక్కడ జీతం...అక్కడ విధులు అన్న చందంగా... ఉందంటున్నారు. దీనితో అధ్యాప కులు, ఇతర సిబ్బందికి జీతాలు అందక ఆవేదనకు గురవు తున్నారు. డైట్‌లో ప్రతి ఉద్యోగి తమవంతుగా చందాలు వేసుకుని ఆ ఖర్చులతో ఆయనతో జీతాల ఫైళ్లపై సంతకాల కోసమని వెళ్తే ఆశాభంగం ఎదురవుతూనే వస్తోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తీరా ఆయన ఫైళ్లపై సంతకం చేయాలనే సమయానికి థంబ్ పడక టెక్నికల్ సమస్య రావటంతో జీతాలు అందక ఇబ్బందులకు గురవుతున్నారు. నెల నెలా ఈఎంఐలు చెల్లించవలసిన ఉద్యో గులు కూడా ఈ బాధితుల్లో ఉన్నారు. ప్రతి నెలా ఈఎంఐలు చెల్లించక పోవటంతో సిబిల్ పడిపోతుందని కొందరు బాధితులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా తమ డైట్‌లో పర్మినెంట్ ప్రిన్సిపాల్‌ను నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

ఉల్లాసంగా కార్తీక వనసమారాధనలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సామాజిక ఐకమత్యానికి ప్రతీక వన సమారాధనలు అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలో నిర్వహించిన పలు వన సమారాధనల్లో పాల్గొన్నారు. కొండపల్లి ఎస్టేట్‌లో నిర్వహించిన కాపు సామాజిక వర్గీయుల ఆత్మీయ వేడుకలో పాల్గొన్నారు. నియోజకవర్గంలో కాపు కల్యాణ మండపం నిర్మాణానికి తన వంతుగా రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకష్ణ మరో రూ10 లక్షల రూపాయలు ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. అలాగే టీటీడీ కల్యాణ మండపంలో యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన సమారాధన వేడుకల్లో కొలుసు పార్థసారథి తో కలిసి పాల్గొన్నారు. గోకవరంలో ఆర్యవైశ్య వర్గీయుల వన సమారాధనల్లో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో ఉన్న ఏకరాత్రి ప్రసన్న మల్లేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన సమరాధన అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర తెలుగు యువత నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), అచ్చెంపాలెం సర్పంచ్ గాజుల శ్రీనివాసరావు, శ్రీరామ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు తోట శ్యం కిషోర్, ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ :** మచిలీపట్నం శ్రీహర్ష కాలేజ్ ప్రాంగణంలో గౌడ, శెట్టిబలిజ, ఈడిగ సంఘాల ఆధ్వర్యంలో శనివారం కార్తీక వనసమారాధన కార్యక్రమం నిర్వహించారు. రకరకాల వంటకాలతో భోజనాలు నిర్వహించారు. అనంతరం జరిగిన పలు సాంస్కతిక కార్యక్రమాలలో పాటలు నత్యాలు ఆటపాటలతో మంచి వినోద కార్యక్రమాలు నిర్వహించారు. 32వ డివిజన్ ఇంచార్జి, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ, జగన్నాథరావు, బోళం హరిబాబు, కుక్కల సత్యనారాయణ, పెడన నియోజకవర్గ కాగిత కృష్ణ ప్రసాద్, మచిలీపట్నం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గున్నం నాగబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ :** మొవ్వ మండలం కూచిపూడిలో స్టేట్ బ్యాంకు సమీపంలోని ఎస్.ఎస్.ఎల్ కన్వెన్షన్ సెంటర్లో ఆదివారం ఆర్యవైశ్యుల కార్తీక వన సమారాధన వేడుకలు నిర్వహించారు. పిల్లలు ఆటపాటలతో ఆనంద వాతావరణంలో గడిపారు. మొవ్వ ఏఎంసీ మాజీ ఛైర్మన్ చీకటిమర్ల శివరామ ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం మండల మాజీ అధ్యక్షుడు ఏచూరిఉమాశంకర్, చీకటిమర్ల బాలభాస్కరరావు, కోట వెంకటరత్నం, పాల్గొన్నారు. అనంతరం భారీగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

బందరులో పాల్గొన్న మంత్రి కొల్లు

ఘంటసాల మండలంలో...

అన్నసమారాధన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో ఆదివారం మహా సుదర్శన యాగాన్ని వైభవోపేతంగా నిర్వహిం చారు. ఈ మహా యాగాన్ని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలను వేద మంత్రోచ్ఛరణ నడుమ వేద పండితులు చేపట్టారు. పల్లకీ సేవలో స్వామివార్లకు భక్తులు ఊరేగింపును నిర్వహించారు. అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులకు భారీ అన్నసమారాధన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ. పి.నాగిరెడ్డి, ప్రసన్న, నాగేశ్వరరెడ్డి, వెంకటలక్ష్మి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

ఆరో రోజుకు ఎయిమ్స్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి : ఎయిమ్స్ కార్మికులకు ఎరియర్స్ వెంటనే చెల్లించాలని వైఎస్ఆర్టియు నాయకులు ఆర్.శ్రీనివాసరాజు తెలిపారు. మంగళగిరి ఎయిమ్స్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు, కార్మికులకు వెంటనే ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళగిరి ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎయిమ్స్ గేటు వద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమం ఆదివారం నాటికి ఆరవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నిరసన దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఎయిమ్స్ యాజమాన్యం గతంలో పనిచేసిన కార్మికులకు ఎరియర్స్ వెంటనే చెల్లించాలని కోర్టు తీర్పు చెప్పినప్పటికీ యాజమాన్యం అమలు చేయడం లేదని విమర్శించారు. ఎరియస్ చెల్లించమని కోర్టు తీర్పు చెప్పినప్పటికీ యాజమాన్యం కార్మికులకు చెల్లించలేదని అన్నారు. వెంటనే ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ యూనియన్ నాయకులు కె.బుజ్జి బాబు, రవి, జి.శ్రీనివాసరావు, జి.నాగరాజు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో రెండు బంగారు పతకాలు

ప్రజాశక్తి - మంగళగిరి : నవంబర్ 2 నుండి 5 తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఫెడరేషన్ కప్ ఎక్యూప్డ్ & క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్ర ప్రదేశ్ తరపున గుంటూరు జిల్లా పవర్ లిఫ్టర్స్ రెండు బంగారు, రెండు వెండి పతకాలు సాధించారని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయ భాస్కర రావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని సంయుక్తముగా ఆదివారం మంగళగిరిలో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు.క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలో 76 కేజీ విభాగంలో బి.లిఖిత బంగారు పతకం, 84 కేజీ విభాగంలో ఈ లక్ష్మివినయ్‌శ్రీ బంగారు పతకం సాధించారన్నారు. ఎక్యూప్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలో 47 కేజీ విభాగంలో ఎం. షానూన్ సిల్వర్ మెడల్, ం84 కేజీ విభాగంలో నాగం జ్ఞాన దివ్య సిల్వర్ మెడల్ సాధించారు. ఈ నలుగురు పవర్ లిఫ్టర్స్ గుంటూరు జిల్లా తెనాలి పట్టణానికి చెందిన వారని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని, కోశాధికారి గుమ్మడి వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్స్ బి.ప్రసాద్, బి చంద్రిక, భాస్కరరావు, జాయింట్ సెక్రటరీలు సాయి రేవతి, ఎస్ డి మస్తాన్ వలి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పవన్ కుమార్, మల్లేశ్వరరావు, సందీప్, మధుబాబు, సుభాని అభినందనలు తెలియజేశారు.

ఆకట్టుకున్న ద్విభాష సినీ సంగీత కచేరీ

విజయవాడ : సువర్ణమణి రిథమ్స్ సమర్పణలో ఆదివారం రాత్రి గాంధీనగర్ కౌతా పూర్ణానందం కళావేదికపై తెలుగు, హిందీ ద్విభాష, ద్విగళం చిత్ర గీతాలాపన సంగీత అభిమానులను ఆకట్టుకుంది. సంస్థ అధ్యక్షుడు, గాయకుడు జోషి మారేపల్లి సారథ్యంలో కచేరీ ఆద్యంతం అలరించింది. జోషి, రసూల్ బాబు, హేమమాలిని, మల్లేశ్వరి తదితరుల పాటలను ప్రేక్షకులు ఆనందించారు. కారుమంచి రాజు పర్యవేక్షణ, డాక్టర్ కొప్పుల అశోక్ ఆనంద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. లైవ్ ఆర్కెస్ట్రా, కీబోర్డుతో రవిబాబు, ప్యాడ్స్‌తో రమణ, తబలతో ఇజ్రాయిల్, విజయ్ పాల్, జాజ్‌తో కొండ సహకారం కార్యక్రమం విజయవంతానికి ఎంతగానో దోహదపడింది. ముఖ్య అతిథులుగా ప్రముఖ గాయకులు, వాస్తు పండిట్ టి.శ్రీనివాసరెడ్డి, కొండేటి శ్రీ దుర్గానాగమణి, ప్రసూనారామన్, డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి, బి.వి.వీరభద్రరావు, కె.డేవిడ్ రాజు, రావూరి మహేశ్వరరావు, బి. శ్రీనివాసరావు, ఎ.జయప్రభ, జోసఫ్, బిఎస్ఎన్ఎల్ శ్రీనివాసరావు విచ్చేశారు. మల్లేశ్వరి, హేమమాలిని, అశోక్ ఆనంద్, జోషి, రసూల్ తదితరులను ఈ సందర్భంగా సత్కరించారు.

ఓపెన్ చదరంగం విజేత రావు జై మల్లేశ్వరరావు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని ఆచార్య ఇన్స్టిట్యూట్లో ఆదివారం చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఆచార్య ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ జె రాజేష్ ప్రారంభించారు. ఈ పోటీలకు ఎన్టీఆర్ జిల్లా మారుమూల ప్రాంతాల నుంచి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలు 6 రౌండ్లు నిర్వహించగా రావు జై మల్లేశ్వరరావు 5.5/6 పాయింట్లతో ప్రథమ, బద్రి నారాయణ 5.5/6 పాయింట్లతో, రాజేష్ 5.5/6 పాయింట్లతో సమానంగా నిలిచారు. టై బ్రేక్ స్కోర్ ఆధారంగా మొదటి 10 స్థానాలలో నిలిచినటువంటి క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకర తో పాటు వివిధ ఏజ్ గ్రూపులలో 06,08,10,12,14 విద్యార్థినీ విద్యార్థులకు మెమొంటోళ్లు మెడల్స్‌తో బహుకరించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ మేనేజర్ ఏ సురేష్ బాబు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి అక్బర్ బాషా మందుల రాజీవ్ పాల్గొని క్రీడాకారులందరికి అభినందనలు తెలియజేశారు.

బాదంతో రక్తంలో షుగర్ నియంత్రణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రతి సంవత్సరం నవంబర్ 14న జరుపుకునే ప్రపంచ మధుమేహ దినోత్సవం, మధుమేహం గురించి అవగాహన మెరుగుపరచటం, అందరికీ అందుబాటులో ఉండే సంరక్షణ ప్రాముఖ్యతను వివరించటం లక్ష్యంగా పెట్టుకుందని ప్రముఖ న్యూట్రిషన్ లీలా కృష్ణ స్వామి తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో మంచి ఆహారం అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ స్వామి మాట్లాడుతూ.. రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో సమతుల్య ఆహారం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రోటీన్, అసంతృప్త కొవ్వులు, డైటరీ ఫైబర్‌తో సహ 15 ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్న బాదంతో మీ రోజును ప్రారంభించడం ఆరోగ్యకరమైన రీతిలో రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుందని తెలిపారు. ప్రీడయాబెటిస్, ఊబకాయంతో బాధపడుతున్న భారతీయులలో భోజనానికి ముందు బాదం వినియోగం రక్తంలో చక్కెర నియంత్రణను గణనీయంగా మెరుగుపరిచిందని అన్నారు. మీ రోజును కొన్ని బాదంలతో ప్రారంభించడం, శక్తి స్థాయిలను మెరుగుపరచడంలో, సంతృప్తిని ప్రోత్సహించడంలో, ప్రాసెస్ చేసిన ఆహారాలపై ఆధారపడటాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి పేర్కొన్నారు.

ఆరోగ్యాంధ్ర సాకారానికి ప్రభుత్వం కృషి

- కలెక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : స్వర్ణాంధ్ర విజన్- 2047 లక్ష్యంతో ఆరోగ్య, సుసంపన్న, ఆనంద ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తున్నామని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, వ్యాధులు గురించి, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటే ఆనందంగా స్వర్ణాంధ్రను సాధించవచ్చని తెలిపారు. వాస్క్యులర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వాస్క్యులర్ వాక్‌థాన్‌ను ఆదివారం నగరంలో నిర్వహించారు. విజయవాడ గవర్నర్‌పేట ఐఎంఏ హాల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ ముఖ్య అతిథిగా విచ్చేశారు. వాక్‌థాన్‌ను ప్రారంభించారు. ఈ వాక్ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వరకు.. అక్కడి నుంచి తిరిగి ఐఎంఏ హాల్ వరకు సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాస్క్యులర్ వ్యాధులు, సర్జరీలు గురించి అవగాహన కల్పించేందుకు వాక్ థాన్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. వాస్క్యులర్ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కలిగే ఇబ్బందులు గురించి వాక్ థాన్ ద్వారా వివరిస్తున్నారని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పిస్తే వారు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి ఒక్కరు దీని గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రముఖ వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ కిరణ్ మాకినేని మాట్లాడుతూ వాస్క్యులర్ సొసైటీ ఆఫ్ ఇండియా లో 800 మంది వరకు సభ్యులు ఉన్నారని చెప్పారు. నేడు దేశవ్యాప్తంగా 22 ప్రాంతాల్లో అంప్యూటేషన్ ఫ్రీ ఇండియా నినాదంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వాక్ థాన్ ను నిర్వహించినట్లు తెలిపారు. వందలో ఎనభై అంప్యూటేషన్ లు మనం మందులు వాడటం, జాగ్రత్తలు పాటించడం, రక్తనాళాలకు చికిత్స చేయడం ద్వారా నివారించవచ్చని అన్నారు. మధుమేహం ఉన్నవారిలో స్పర్శ తగ్గుతుందని, రక్త ప్రసరణ కూడా తగ్గవచ్చని తెలిపారు. న్యూరోపతి, వాస్క్యులోపతి, డయాబెటిస్ ఉంటే కాలు పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. వీరు వైద్యుల సలహా మేరకు నడుచుకుంటే ఆ ప్రమాదం నుంచి బయటపడొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాస్కులర్ సర్జన్ లు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పిజిఆర్ఎస్

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా సోమవారం ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను వెబ్సైట్‌లో నమోదు చేసుకోవచ్చని.. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

వివాదాలకు దూరంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లకు, చెడు నడత కలిగిన వారికి ఆదివారం పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ వైవిఎల్ నాయుడు నందిగామ టౌన్, మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివాదాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కౌన్సిలింగ్‌లో ఎస్ఐ సూర్య వంశీ , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రకళా పోటీలకు విశేష స్పందన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

బాలల దినోత్సవం, ప్రజాసైన్స్ ఉద్యమ నాయకుడు అనుమకొండ సురేష్ 62వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఫోరం ఫర్ ఆర్టిస్ట్ సంస్థ నగరంలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో బాలబాలికలకు చిత్రకళా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 450 మంది విద్యార్థులు నగరంలోని వివిధ ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల నుండి పాల్గొన్నారు. దీనికి ఎలాంటి రుసుము లేకుండా మూడు క్యాటగిరీలో బాల బాలికలు చిత్రాలు గీశారు. మొదటి కేటగిరీలో 3, 4, 5 తరగతుల విద్యార్థులకు వారికి నచ్చిన చిత్రం, 6, 7 తరగతుల వారికి సాంప్రదాయ క్రీడలు, 8, 9, 10 తరగతి విద్యార్థులు వారికి నచ్చిన సైన్స్ ఆవిష్కరణ అనే అంశాలపై చిత్రాలు గీయడానికి సూచించారు. ఈ పోటీలు ముగిశాక జనవిజ్ఞాన వేదిక వారిచే మ్యాజిక్ షో ప్రదర్శన జరిగింది. అనంతరం జరిగిన సభలో చిత్రకళా పోటీలలో మెరుగైన చిత్రాలను గీసిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సభలో గౌరవ అతిథులు డాక్టర్ మన్నే సంజయ్ దత్ (డెంటిస్ట్), డాక్టర్ హేమశ్రీ (గైనకాలజిస్ట్), శ్రీ చల్లా మధుసూదన్ రావు (మనబడి), శ్రీ సుంకర కిషోర్ బాబు (డైరెక్టర్ గాంధీ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్), శ్రీ తవ్వ సురేష్ (జనవిజ్ఞాన వేదిక), శ్రీయుత రామరాజు (అమరావతి బాలోత్సవ్) చేతులు మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి జడ్జిలుగా వ్యవహరించిన ప్రముఖ చిత్రకారులు అరసవల్లి గిరిధర్, మల్లిక్ మాట్లాడుతూ.. బాలబాలికలు గీసిన చిత్రాలు అద్భుతంగా ఉన్నాయని, బహుమతి పొందిన వారితోపాటు రాని వారు కూడా చాలా ఆలోచన ఆత్మాకంగా చిత్రాలు గీశారని తెలిపారు. ఫోరమ్ ఫర్ ఆర్టిస్ట్ అధ్యక్షులు హనుమకొండ సునీల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి పాటుపడిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి ఫోరమ్ ఫర్ ఆర్టిస్ట్ సభ్యులు హనుమకొండ సునీల్, అరసవల్లి గిరిధర్, శ్రీ మల్లిక్, రమేష్, సంధ్య, స్వాతి పూర్ణిమ, రజియా, లోకేష్, శ్రావణ్ డాక్టర్ సుష్మ, రాశి తమ వంతు సహాయ సహకారాలు అందజేశారు. కెపి అపారెల్స్ కృష్ణ ప్రసాద్ ప్రతి ప్రోగ్రాంకు పర్యావరణహితమైన క్లాత్ బ్యాగ్ బహుమతితోపాటు అందజేశారు.

'ప్రజా ఉద్యమం' విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి పోరాటం చేస్తుందని ఆ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో "ప్రజా ఉద్యమం" నిరసన ర్యాలీ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 12న 'వైయస్ఆర్‌సిపి ప్రజా ఉద్యమం' పేరుతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో చేపట్టే నిరసన ర్యాలీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9 గంటలకు వైయస్ఆర్ సీపీ కార్యాలయం నుండి ప్రజా ఉద్యమం ర్యాలీ ప్రారంభమవై పాత మున్సిపల్ ఆఫీస్, నెహ్రూ చౌక్, కన్యాకుమారి పాన్‌షాప్, సత్యనారాయణ పురం సాయిబాబా ఆలయం, ఆర్‌సిఎం చర్చి మీదగా తహశీల్దార్ కార్యాలయం వరకు సాగుతుందన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ర్యాలీని విజయవంతం చేయాలని కార్యకర్తలకు, పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పసుపులేటి సత్య శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, అనుమంచిపల్లి గ్రామ సర్పంచ్ పాసుగంటి త్రివేణి-బ్రహ్మానాయుడు, తదితరులు పాల్గొన్నారు.